సైబర్ నేరాలపై అవగాహన

కథలాపూర్, ఏప్రిల్ 20: కథలాపూర్ బస్టాండ్ ఏరియాలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సైబర్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి, మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మూఢ నమ్మకాలను నమ్మవద్దన్నారు. సైబర్ మోసాలు జరిగితే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఇక్కడ పోలీస్ అధికారులు లీలా నాయక్, రాజు, మధు, అరుణ్, తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనలో నిరంతరం కృషి

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

జగిత్యాల, ఏప్రిల్ 20: విద్యార్థులకు అత్యుత్తమ విద్యనందించడమే లక్ష్యంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయని విద్యాసంస్థల అధినేత డా వీ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల అల్ఫోర్స్ ఐఐటీ అకాడమీలో జాతీయస్థాయి అత్యుత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులను ఆదివారం ఆయన అభినందించారు. స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలోని అల్ఫోర్స్ ఐఐటీ అకాడమీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఐఐటీ -జేఈఈ (మెయిన్) ఫలితాల్లో జగిత్యాలలోని అల్ఫోర్స్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయిలో ప్రశంసనీయమైన పర్సంటైలతో జయకేతనం ఎగురవేయడం జిల్లాకే గర్వకారణమని చెప్పారు. ఇనుగుర్తి అంకిత్ సాయి 99.81, డీ గోపిక హర్షిత 97.41, ఏ మధు 95.24, జీ సాకేత్ 94.25, పీ వర్ణిత్ 93.07, కే. గ్లాడిస్ 80.97, ఆర్ లహరిక 85.6, ఎస్ శివాని 84, భార్గవి 84.056 అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి భవిష్యత్‌లో నిర్వహించబోయే ఐఐటీ-జెఈఈ(అడ్వాన్స్) పరీక్షలో సైతం సంచలన ఫలితాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ క్యాంపస్‌ల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మపురి: ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్గటూర్: ఎండపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేకులు కోసి.. స్వీట్లు పంచి

- ఘనంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు
- ఆలయాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రత్యేక పూజలు

ధర్మపురి, ఏప్రిల్ 20: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకొన్నారు. కేకులు కోసి.. స్వీట్లు పంచి పెట్టారు. ధర్మపురిలోని లక్ష్మీనరసింహ స్వామి అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలోని నంది చౌక్ వద్ద కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ డా ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు అయ్యోరి రాజేశ్‌కుమార్, సంగి సత్తెమ్మ, ఇందారపు రామన్న, మొగిలి శేఖర్, యూనుస్, శేఖర్, ఆకుల రాజేశ్, మహేశ్. రాజన్న, రాజేందర్, చుక్క రవి, అశోక్, వేణు, రంజిత్ తదితరులు ఉన్నారు.

పెగడపల్లి, ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, జిల్లా సీనియర్ నాయకుడు నారెడ్డి రాజిరెడ్డి, మండల నాయకులు నరేందర్‌రెడ్డి, గంగాధర్, కరుణాకర్‌రావు, రాజు, నర్సింహారెడ్డి, స్వామి, రాజేశ్వర్‌రావు, లక్ష్మణ్, కొండయ్య, తిరుపతి, విజయ్‌యాదవ్, సంజీవరెడ్డి, రమేశ్, రవి, సత్యనారాయణరెడ్డి, వెంకన్న, రహీం, జానీ, ఆనందం, శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్గటూర్, ఏప్రిల్ 20: వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో బీఆర్ఎస్ మండల శాఖల ఆధ్వర్యంలో నాయకులు కేక్‌లు కోసి.. పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చల్లూరి రాంచందర్‌గౌడ్, సింహాచలం జగన్, నాయకులు గాజుల మల్లేశం, మారం జలేందర్‌రెడ్డి, చుంచు మల్లేశం, గాదం భాస్కర్, సంజీవ్‌యాదవ్, రాజిరెడ్డి, బుచ్చిలింగం, తిరుపతి, భాస్కర్, తిరుపతి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం నియామకం

మల్యాల, ఏప్రిల్ 20: తాటిపల్లి గ్రామంలో శివమార్కండేయ పద్మశాలీ సంఘ నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ఎనగందుల గంగాధర్, పూర్వ అధ్యక్షులుగా దాసరి మల్లేశం, బింగి వేణు, అధ్యక్షులుగా కస్తూరి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడిగా మంచాల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా బాలె గంగాస్వామి, కోశాధికారిగా పెంట గణేశ్, సహాయ కార్యదర్శులుగా గుండేటి రమేశ్, భూదారపు విజయ్‌కుమార్, ప్రచార కార్యదర్శిగా దాసరి నరేశ్, శివప్రసాద్ ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ముల్క మల్లయ్య, సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.

రక్తదానం చేసిన ఫిజియోథెరఫిస్ట్

మారుతీనగర్, ఏప్రిల్ 20: మెట్‌పల్లి పట్టణంలో కోర్టు కాలనీకి చెందిన పిట్ల అర్జున్-శోభ దంపతుల కొడుకు పుష్పిత్ (10) ఐదేండ్ల నుంచి తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. 20రోజులకోసారి వైద్యులు రక్తాన్ని ఎక్కించేవారు. ప్రతిసారి హైదరాబాద్, కరీంనగర్ దవాఖానలకు వెళ్లేవారు. ఈ క్రమంలో ఆదివారం పుష్పిత్ అనారోగ్యానికి గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ఫిజియోథెరఫిస్ట్ అజీమ్ రాద్న్యా బ్లడ్ బ్యాంక్‌కు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన డాక్టర్ అజీమ్‌ను మెట్‌పల్లి ఐఎంఎఏ అధ్యక్షుడు డాక్టర్ గంగాసాగర్ అభినందించారు.

ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

మల్యాల: కొనుగోలు కేంద్రంలో సిబ్బందికి సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

మల్యాల/కొడిమ్యాల, ఏప్రిల్ 20: ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. మల్యాల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్, నూకపల్లి, మద్దుట్ల, రామన్నపేట, ముత్యంపేట, కొడిమ్యాల మండలం రామ్‌సాగర్, డబ్బుతిమ్మాయిపల్లిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధాన్యం తూకం వేసిన వెంటనే బస్తాలను మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు. ఇప్పటివరకు తూకం వేసిన వరి ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ వెంట డీఆర్‌డీఏ రఘువరన్, ఆర్డీవో మధుసూదన్, నాయబ్ తహసీల్దార్లు నీతా, కిరణ్‌కుమార్, ఆర్ఐలు కరుణాకర్, తిరుపతి, ఎఫ్ఐ నర్సింహస్వామి, ఇన్‌చార్జీ ఏపీఎం పద్మ, సీసీ మంగ, తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

జగిత్యాలరూరల్, ఏప్రిల్20: జగిత్యాల రూరల్ మండలం అనంతారం-పొలాస రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరి తీవ్రంగా గాయపడ్డారు. నిర్మల్ జిల్లా దిలవారుపూర్‌కు చెందిన విస్తాపురం భూమేశ్, కోడే మధుతోపాటు మరో ఇద్దరు కారులో ధర్మపురి దేవస్థానానికి దర్శనానికి వెళ్లి తిరిగివస్తుండగా ఆదివారం సాయంత్రం వీరిని కారును లారీ ఢీకొట్టింది. ఈప్రమాదంలో భూమేశ్, మధుకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. నిర్మల్ జిల్లాకు చెందిన కదం శ్రీరాం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆత్మీయ సన్మానం

యాదవ సంఘం యూత్ అధ్యక్షుడిని సన్మానిస్తున్న సభ్యులు

కోరుట్లరూరల్, ఏప్రిల్ 20: మోహన్‌రావుపేట గ్రామంలో మండల యాదవ సంఘం యూత్ అధ్యక్షుడు దీనవేని రంజిత్‌తోపాటు కార్యవర్గ సభ్యులను సంఘం సభ్యులు ఆదివారం శాలువాలతో ఆత్మీయ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యుడు దీనవేని ముకేశ్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశ్‌యాదవ్, నాయకులు శేఖర్, రాజు, మహేశ్, గంగరాజం, రాకేశ్, లక్ష్మణ్, శ్రీ కృష్ణా యూత్ యాదవ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

గోవిందారంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో మధుసూదన్‌రెడ్డి

మేడిపల్లి, ఏప్రిల్ 20: సర్కారు బడుల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని భీమారం మండల ఎంఈవో యాళ్ల మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. భీమారం మండలం గోవిందారం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. తర్వాత బడిబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కరండ్ల మధుకర్, హెచ్ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి

మేడిపల్లి, ఏప్రిల్ 20: పోరుమల్ల గ్రామంలో ఆదివారం జగిత్యాల పట్టణానికి చెందిన పావని దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ పెద్దిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి 110మందిని పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ పెద్దిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ తౌటి తిరుపతిరెడ్డి, ఆర్ఎంపీ, పీఎంపీలు మురళి, రంజిత్, తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మల్లాపూర్, ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సుమారు రూ.17,16,500లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పలువురు లబ్ధిదారులకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అందజేశారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నదని తెలిపారు. ఇక్క డ ఏఎంసీ చైర్‌పర్సన్ అంతడుపుల పుష్పలత, మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాపురెడ్డి, రాజన్న, తదితరులు ఉన్నారు.

జీపీ కార్మికుల కడుపుకొట్టొద్దు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్

- బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్

జగిత్యాల, ఏప్రిల్ 20: పంచాయతీ కార్మికుల కడుపుకొట్టొదని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా విస్తృతస్థాయి సమావేశం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. ఏండ్ల తరబడి గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ఆరోపించారు. మే 20న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి పులి మల్లేశం, జిల్లా నాయకులు రాజన్న, రాజేందర్, సత్తయ్య, రాజు, దేవయ్య, జోగవ్వ, అంజయ్య, రాధ, భూమన్న, రామయ్య, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

కనువిందు చేస్తున్న మలబార్

జోగినిపల్లి రహదారికి ఇరువైపులా వీరబూసిన మలబార్ చెట్ల పువ్వులు

హరితహారంలో భాగంగా జోగినిపల్లికి వెళ్లే రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. ప్రస్తుతం అవి ఏపుగా పెరిగి గ్రామస్తులు, వాహనదారులకు నీడతో పాటు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. అందులో కొన్ని మలబార్ మొక్కలు ఏపుగా పెరిగి, చెట్టంతా పూలతో కనువిందు చేస్తున్నాయి. వాహనదారులు బాటసారులు మలబార్ పూల చెట్ల వద్ద సెల్ఫీలు దిగుతూ ఆహ్లాదాన్ని ఆస్వాదిస్తున్నారు.

- కోరుట్ల రూరల్, ఏప్రిల్ 20

మేడిపల్లిలో దెబ్బతిన్న నువ్వు పంటను పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్ గోవర్ధన్, నాయకులు

దెబ్బతిన్న పంటల పరిశీలన

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 20: అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను మెట్‌పల్లి ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ ఆదివారం పరిశీలించారు. మేడిపల్లి గ్రామంలో దెబ్బతిన్న నువ్వు, సజ్జ పంటలను పరిశీలించి, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ గుండెల నగేశ్, గంగాధర్, రాజేశ్, శ్రీనివాస్, రమేశ్, చిన్నరాజిరెడ్డి, మనోజ్, ఖుతుబ్‌పాషా, కల్లెడ గంగాధర్, రాజ్‌కుమార్ ఉన్నారు.

మండల ఉపాధ్యక్షుడిగా దురిశెట్టి లక్ష్మణ్‌కుమార్

మేడిపల్లి, ఏప్రిల్ 20: భీమారం మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన దురిశెట్టి లక్ష్మణ్‌కుమార్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు మేకల పరశురాం, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేశ్ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఇక్కడ జాతీయ బీసీ సంక్షేమ సంఘం భీమారం, రుద్రంగి మండలాధ్యక్షులు నాంచారి రాజేందర్, మీసాల మల్లేశ్‌యాదవ్, చందుర్తి మండల ఉపాధ్యక్షుడు హనుమయ్యచారి, చందుర్తి మండల ముఖ్య సలహాదారుడు తిప్పని నర్సయ్య, మండల ప్రతినిధి మట్కం మల్లేశం, జిల్లా రాజు ఉన్నారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న లక్ష్మణ్‌కుమార్

యువకుడి కిడ్నాప్ కలకలం

- హైడ్రామాను చేదించిన పోలీసులు

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 20:గుమ్లాపూర్ గ్రామంలో యువకుడి కిడ్నాప్ కలకలం సృష్టించింది. గ్రామస్తులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మంద లక్ష్మిరాజం అనే యువకుడు శనివారం తనను కొందరు కిడ్నాప్ చేశారని తన పెద్దనాన్న మంద వెంకటికి వాట్సాప్ ద్వారా సమాచారం అందించారు. ఈ మేరకు కిడ్నాపర్లు రూ.7లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాట్సాప్ సమాచారాన్ని చూసిన వెంకటి కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో తన వాహనాన్ని కోరుట్ల బస్టాండ్‌లో ఉంచినట్లు తెలపడంతో గాలించగా ద్విచక్రవాహనం దొరికింది. దీంతో తండ్రి గంగరాజం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకు ముందు రూ.30వేలు కుమారుడి ఫోన్ పే ద్వారా పంపారు. ఫోన్ మెసేజ్‌లను ట్రేస్ చేసి లక్ష్మీరాజం ఎక్కడున్నాడని తెలుసుకొని సికింద్రబాద్ రైల్వే స్టేషన్‌లో ఉన్నట్లు తెలుసుకొని పోలీసులు లక్ష్మీరాజంను తీసుకొస్తున్నారు. డబ్బుల కోసం కిడ్నాప్ హైడ్రామా చేసినట్లు తెలుస్తోంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నది.

మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సీనియర్ సిటిజన్స్

మహిళా చట్టాలపై అవగాహన

జగిత్యాల, ఏప్రిల్ 20: తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ రంగాలకు చెందిన 16 మంది విశిష్ట మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల గురయితే ధైర్యంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేయాలన్నారు. నిందితులకు ₹50వేల జరిమానాతోపాటు పదోన్నతులు నిలిపివేయడం, సస్పెన్షన్‌కు కమిటీ సిఫార్సు చేస్తే జిల్లా అధికారి అమలు చేస్తారన్నారు. సదస్సులో రిటైర్డ్ తహసీల్దార్ పీసీ హన్మంత్‌రెడ్డి, శ్రావణి సంస్థ అధ్యక్షుడు దిండిగాల విఠల్, మహిళా సంఘాల జేఏసీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ, పద్మ, బక్కశెట్టి లక్ష్మి, రాధ, విజయ, పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని 2008-09 పదోతరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం స్థానిక లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఒకరి భాగోగుళు ఒకరు తెలుసుకొని ఉల్లాసంగా ఉత్సాహం గడిపారు. అలనాటి ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఈస్టర్ పర్వదిన వేడుకలు

కథలాపూర్, ఏప్రిల్ 20: మండల కేంద్రంతోపాటు భూషణరావుపేట, తాండ్రియాల గ్రామాల్లోని చర్చిల్లో ఆదివారం ఈస్టర్ పర్వదినం వేడుకలు నిర్వహించారు. ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. సామూహికంగా భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఫాస్టర్లు గసికంటి సామ్యేల్, ఫ్రాన్సీస్, బ్రదర్ కిషన్, నరేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

నేడు ముడుపుల లెక్కింపు

మల్యాల, ఏప్రిల్ 20: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిదానంలో హనుమాన్ చిన్న జయంతోత్సవాల నేపథ్యంలో దీక్షాపరులు స్వామివారికి సమర్పించిన ముడుపులను ప్రాకార మండపంలో విప్పి సోమవారం లెక్కించనున్నట్లు ఆలయ ఏవో శ్రీకాంతరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు దర్శనం, కానుకల సమర్పణకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు ఏవో తెలిపారు.

క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం

- జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముత్తయ్యరెడ్డి

జగిత్యాల, ఏప్రిల్ 20: క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎలేటి ముత్తయ్యరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి మే 25 వరకు ఉదయం 6 నుంచి 7.30 గంటల వరకు సాయంత్రం 5.30నుంచి రాత్రి 7గంటల వరకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం మరిపెల్లి కార్తీక్ (మెట్‌పల్లి మిని స్టేడియం- 99595 23772), సీహెచ్ శంకర్ (కోరుట్ల మిని స్టేడియం-99855 87043), ఎల్ శ్రీకాంత్‌రెడ్డి (జగిత్యాల ఎస్‌కెఎన్‌ఆర్ డిగ్రీ కళాశాల మైదానం-95509 63101), ఎం భానేష్ (ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం- 63055 34658), అంజయ్య (మల్యాల మండలం-83410 37156), బీ కొమురయ్య (ఎండపల్లి మండలం-96521 38220), కే గంగాసాగర్ (మల్యాల-తక్కళ్లపల్లి 9000365409), ఎం ప్రశాంత్ (మెట్‌పల్లి టౌన్-77024 35762), బీ అంజయ్య (బీర్‌పూర్ మండలం-99633 82229), ఎం ప్రశాంత్ (బుగ్గారం-సిరికొండ -96187 57757), నాగరాజు (మెట్‌పల్లి-వెల్లుల్ల- 93463 78523), రాజు (ఇబ్రహీంపట్నం మండలం-94411 83035), ఏ మహేశ్ (రాయికల్-కట్కాపూర్ -80745 45019) నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కోరుట్ల, ఏప్రిల్ 20: పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన అధ్యక్షుడిగా ఎతిరాజం నర్సయ్య, కార్యవర్గ సభ్యులుగా నేతి శ్రీనివాస్, కట్కం దివాకర్, కోట గంగాధర్, గోడికే రాములు, చిలువేరి విజయ్‌కుమార్, చిట్యాల పద్మ ఆదివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఎం రాజ మొగిళి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఇక్కడ ఏవో ఎం విక్రమ్, పెడివెళ్లి నర్సయ్య, సింగిల్‌విండో చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, మాజీ కౌన్సిలర్ తిరుమల గంగాధర్, క్యాతం రాజు, శీలం వేణుగోపాల్, అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు, మచ్చ కవిత, పెరుమాండ్ల సత్యనారాయణగౌడ్ ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- ఆరవల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఆరవల్లిలో ధాన్యం తూకం వేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, ఏప్రిల్ 20: రైతులకు ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేరొకన్నారు. ఆరవల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. కేంద్రాల్లోని ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అకాల వర్షాలకు ధాన్యం తడువకుండా తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అంతకుముందు గ్రామంలోని ఆలయాల్లో విప్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్, వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, నాయకులు శోభారాణి, శ్రీనివాస్‌యాదవ్, మురళి, నవీన్, తిరుపతి, కిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఐకేపీ సీసీలు తిరుపతి, శశికుమార్ పాల్గొన్నారు.